# SUCCESS STORY (1)

'ఎండాడ ప్రాధమికోన్నత పాఠశాల అర ఎకరం విస్తీర్ణం లో 9తరగతి గదులతో విశాలంగా కనిపించే పాఠశాల తరగతి గదుల మట్టానికి 5అడుగుల లోతులో ఆవరణ, ఆటస్థలం  ఉంది.

వర్షం పడతేచాలు పాఠశాల ఆవరణలో మోకాలు లోతు నీరు చేరుతుంది. బడి గేటు నుండి తరగతి గది లోనికి చేరాలంటే పిల్లలకు, ఉపాధ్యాయులకు ఫీట్లు తప్పనిసరి.'  ఇది ఇప్పటి మాటకాదు. గతేడాది వరకు పడిన పాట్లు. పాఠశాల ఆవరణను మట్టితో నింపాలండే మాటలుకావు, కనీసం ఒక వంద లారీల మట్టి అయినా కావాలి మరేంచేయాలి? ప్రభుత్వానికి, అధికారులకు వినతి పత్రాలును ఉపాధ్యాయులు అందించారు. కాని నిబంధనల ప్రకారం వీటికి నిధులు లేవు.

ఇక డిపార్టుమెంటు ద్వారా సమస్య పరిష్కారం కాదని ఉపాధ్యాయులకు అర్ధమయ్యింది.

ప్రధానోపాధ్యాయుడు జి.రవి నాయకత్వంలో గ్రామ పెద్దలను కలిసి సమస్యను వివరించడం జరిగింది. ఇది వారికి(గ్రామస్తులకు)ఈ సమస్య కొత్త కాదు. అనేక ఏళ్ళ నుంచీ వారు గమనిస్తున్నదే. పరిష్కరించాలని  మనస్సులో ఉన్ననూ, ఆర్ధిక సమస్యతో ముడిపడి ఉన్నందువళ్ళ ముందుకురాలేకపోయారు.

మరి ఈసారి రామాలయం, గ్రామాభివృద్ధి కమిటీ ధృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఈ మంచి కార్యానికి ఆర్ధికవనరులనూ సూచించడం జరిగింది. గ్రామ పెద్దలు మరోమారు ప్రత్యేక సమావేశం నిర్వహించుకొన్నారు.  నూట ఇరవై లారీల గ్రావెల్ మట్టిని పాఠశాల ఆవరణలో వేయించారు. సుమారు వారం రోజుల పాటు ఈ పనిని వారే పర్యవేక్షిస్తూ లారీలు పోసిన మట్టిని ప్రొక్లెయినర్‌లచే చదును చేయించారు. ఈ సందర్భంగా విరిగిపోయిన ప్రహరీ గేటును తీసివేసి మరలా క్రొత్త గేటును గ్రామ పెద్దలే చేయించారు. ఈ మహాకార్యానికి సుమారు ఒక లక్షా ఇరవై వేల రూపాయల వరకు ఖర్చు అయింది.






M.P.U.P. SCHOOL, YENDADA. CHINAGADILI MD VISAKHA DT